
మేయర్ మౌర్యకు జీరో టికెట్ అందజేస్తున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

మహిళలకు ఉచిత ప్రయాణం

- తిరుపతిలో జెండా ఊపిన మంత్రి ఆనం
- మిగిలిన డిపోల్లో ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యేలు



చంద్రగిరి ఎమ్మెల్యే నానీ డ్రైవింగ్ - టిక్కెట్లు ఇస్తున్న సుధారెడ్డి

తిరుపతి/తిరుపతి(ఆర్టీసీ), ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): 'స్త్రీ శక్తి' పేరిట ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అందుబాటులోకి వచ్చింది. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా శుక్రవారం సాయంత్రం 5.20 గంటలకు తిరుపతి ఆర్టీసీ బస్టాండు ఆవరణలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి రెండు ఎక్స్‌ప్రెస్‌లు, రెండు పల్లె వెలుగు సర్వీసులను ప్రారంభించారు. వాటిలో తిరుపతి-అప్పలాయగుంట పల్లెవెలుగు బస్సులో మంత్రి, కలెక్టర్ వెంకటేశ్వర్, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి, జేసీ శుభమ్ బన్సాల్, కమిషనర్ మౌర్య, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువంశీ, తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్‌రెడ్డి, శాప్ ఛైర్మన్ రవినాయుడు, యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్, డీసీసీబీ ఛైర్మన్ అమాస రాజశేఖర్ రెడ్డి, హస్తకళల కార్పొరేషన్ ఛైర్మన్ పసుపులేటి హరిప్రసాద్, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం, డీపీటీవో జగదీష్, డిపో మేనేజర్ బాలాజీ తదితరులు ప్రయాణించారు. బస్సులో తొలి జీరో టికెట్‌ను కమిషనర్ మౌర్యకు మంత్రి అందజేశారు. జిల్లాలో 356 బస్సుల్లో.. 136 మార్గాల్లో ఈ పథకం అమలవుతుందన్నారు. ఒక మహిళకు నెలకు సుమారు రూ.1,050 ఆదా అవుతుందన్నారు. మంగళంలోని ఆర్టీపే కార్యాలయం ఎదుట తిరుపతి-తిరుచానూరు పల్లె వెలుగు బస్సు సర్వీసును చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానీ ప్రారంభించి.. బస్సు నడిపారు. ఆయన భార్య సుధారెడ్డి జీరో టిక్కెట్లు ఇచ్చారు. శ్రీకాళహస్తిలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి బస్సు నడపగా.. ఆయన తల్లి బృందమ్మ మహిళలతో కలిసి బస్సులో ప్రయాణించారు. వెంకటగిరి పాత బస్టాండులో ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, గూడూరు ఆర్టీసీ బస్టాండులో ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్, సూళ్ళూరుపేట ఆర్టీసీ బస్టాండులో ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ ప్రారంభించారు. పుత్తూరులో ఉదయాన్నే ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ లాంఛనంగా జెండా ఊపి ప్రారంభించారు.

సత్యవేడులో పట్టుబట్టి ప్రారంభించిన ఎమ్మెల్యే

పిచ్చాటూరులో ఉచిత ప్రయాణం ప్రారంభించేలా ఎమ్మెల్యే ఆదిమూలం కార్యక్రమం ఖరారైంది. దీంతో సత్యవేడులో టీడీపీ సమన్వయకర్త కూరపాటి శంకర్‌రెడ్డి, నరసింహ యాదవ్ ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభిస్తారనే ప్రచారం జరిగింది. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం సత్యవేడులో స్వాతంత్ర దిన వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే.. సాయంత్రం దాకా అక్కడే ఉండి స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించారు.



బస్సు నడుపుతున్న శ్రీకాళహస్తి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి - మహిళలతో కలిసి ప్రయాణిస్తున్న బృందమ్మ

మురిసిన మువ్వన్నెల జెండా

- ఎస్వీయూ స్టేడియంలో అంబరాన్నంటిన స్వాతంత్ర్య సంబరాలు
- 391మందికి ప్రశంసాపత్రాలు


జెండాను ఎగురవేసి సెల్యూట్ చేస్తున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, చిత్రంలో కలెక్టర్, ఎస్పీ తదితరులు


ప్రథమ బహుమతి
ద్వితీయ బహుమతి
తృతీయ బహుమతి

తిరుపతి(కలెక్టరేట్), ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): మువ్వన్నెల జెండా మురిసింది. ప్రభుత్వ.. ప్రైవేటు కార్యాలయాలు, సంస్థలు, ఊరూరా రెపరెపలాడింది. తిరుపతిలోని ఎస్వీయూ స్టేడియంలో 79వ స్వాతంత్ర్య దిన వేడుకలను శుక్రవారం ఉదయం నిర్వహించారు. ఉదయం 9 గంటలకు ఎస్వీయూ స్టేడియానికి చేరుకున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ హర్షవర్ధనరాజుతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సాయుధ దళాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరచిన 391 మందికి ప్రశంసాపత్రాలు అందించారు. ఈ సందర్భంగా పోలీసు దళాల కవాతు, అతిథులకు జాగిలాలు పుష్పగుచ్ఛం ఇవ్వడం, నేరస్తులను పట్టుకునే విన్యాసాలు.. అగ్నిమాపక శాఖ వాటర్ విన్యాసాలు (త్రివర్ణరంగులు) అబ్బురపరిచాయి. వివిధ పాఠశాలల విద్యార్థులు దేశభక్తిని, ఐక్యతాభావాన్ని చాటేలా సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. వీరిని మంత్రి, కలెక్టర్ తదితరులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు, బొజ్జల సుధీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ కల్యాణ చక్రవర్తి, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు నరసింహయాదవ్, పసుపులేటి హరిప్రసాద్, చంద్ర, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, నగరపాలకసంస్థ కమిషనరు మౌర్య, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువంశీ, డీఆర్వో నరసింహులు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, ప్రజలు పాల్గొన్నారు.

కార్పొరేషన్ శకటానికి ప్రథమ బహుమతి

ప్రభుత్వ శాఖల ప్రగతిని తెలియజేస్తూ 11 శకటాలను ప్రదర్శించారు. వీటిలో నగరపాలకసంస్థ శకటానికి ప్రథమ.. చేనేత, హస్తకళలు, కొయ్యబొమ్మలు వంటి రూపకల్పనతో ప్రదర్శించిన డీఆర్‌డీఏ మెప్మా శకటానికి ద్వితీయ.. అన్నదాత సుఖీభవ.. సుపరిపాలనలో తొలి అడుగు అంశంతో రూపుదిద్దుకున్న వ్యవసాయ శకటానికి తృతీయ బహుమతులు లభించాయి. ఆయా శాఖల అధికారులకు బహుమతులు అందించారు.







స్టాళ్లు.. మెగా చెక్కుల పంపిణీ

అభివృద్ధి, సంక్షేమ కార్యకలాపాలపై 12 ప్రభుత్వ శాఖలు స్టాళ్లను ఏర్పాటు చేశాయి. డీఆర్‌డీఏ సెర్ప్ ద్వారా 410 మహిళా సంఘాలకు (38,090మంది) రూ.700.64 కోట్ల బ్యాంకు లింకేజీ చెక్కులను కలెక్టర్ వెంకటేశ్వర్ పంపిణీ చేశారు. స్త్రీనిధి పథకం కింద 2,990సంఘాలకు (14,934మంది) రూ.103..10కోట్లు, మహిళల ఆధ్వర్యంలోని వ్యాపారుల ప్రోత్సాహ పథకం కింద 2,006మందికి రూ.31కోట్లు, ఉన్నత పథకం కింది 282మందికిరూ.2.24కోట్లు, పది మందికి గుడ్లబండ్ల పంపిణీ కింద రూ.5కోట్లుమంజూరు, మొత్తం 3,400 సంఘాలకు చెందిన 55,322మందికి రూ.841.98కోట్లు మంజూరు, డీఆర్‌డీఏ మెప్మా ద్వారా బ్యాంకు లింకేజీ పథకం కింద 1,146 సంఘాలకు (11,460మంది) రూ.181.34కోట్ల మెగా చెక్కులను అందించారు.

పోరాట స్ఫూర్తితో.. జిల్లా అభివృద్ధి

- స్వాతంత్ర్య దిన వేడుకల్లో మంత్రి పిలుపు
- ఐదేళ్లలో తలసరి ఆదాయం ఆరు లక్షలు దాటుతుందన్న ఆనం

తిరుపతి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య దినోత్సవ స్ఫూర్తితో జిల్లాను అభివృద్ధి పథంలో ఉన్నతంగా నిలిపేందుకు అందరూ కృషి చేయాలని రాష్ట్ర దేవదాయశాఖ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పిలుపిచ్చారు. శుక్రవారం తిరుపతిలోని ఎస్వీయూ స్టేడియంలో నిర్వహించిన వేడుకలకు ఆయన రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. జిల్లాలో పారదర్శక పాలన అందించడంలో యంత్రాంగం చూపిస్తున్న శ్రద్ధ ప్రశంసనీయమన్నారు. వివిధ రంగాల్లో జిల్లాలో జరుగుతున్న పనులను మంత్రి ఆనం వివరించారు. స్వర్ణాంధ్ర 2047 విజన్ కింద జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి ప్రణాళికలు తయారు చేశామన్నారు. ప్రస్తుతమున్న జిల్లా స్థూల ఉత్పత్తి రూ.91,478 కోట్ల నుంచీ రూ. 12,69,633 కోట్లకు పెరిగేలా లక్ష్యాలను నిర్దేశించుకున్నామన్నారు. జిల్లా తలసరి ఆదాయం 2028-29 నాటికి రూ.6,01,297కు చేరుతుందన్న అంచనా ఉందన్నారు. 80,477 బంగారు కుటుంబాలను గుర్తించగా, 60,997 కుటుంబాలను 6,197 మంది మార్గదర్శులు దత్తత తీసుకున్నారని వివరించారు. అన్నదాతా సుఖీభవ కింద జిల్లాలో 1.54 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.105.18 కోట్లు జమ చేశామన్నారు. 36 మంది రైతులకు శిక్షణ ఇచ్చి 80 శాతం రాయితీ కింద రూ.2.82 కోట్లతో 36 డ్రోన్లు ఇచ్చామన్నారు. గోకులం పథకం కింద 90 శాతం సబ్సిడీతో 1286 షెడ్లు నిర్మించినట్లు తెలిపారు. జిల్లాలో పారిశ్రామిక, పర్యాటక పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఉందన్న ఆయన.. ఈ ఏడాది 5886 ఎంఎస్ఎంఈల ద్వారా రూ.191 కోట్ల పెట్టుబడులతో 12 వేల మందికి ఉపాధి చూపినట్లు తెలిపారు. తూపిలిపాలెంలో బీచ్ టూరిజం అభివృద్ధి కోసం 20 ఎకరాలు సేకరిస్తున్నామన్నారు. వీసీఐసీ ప్రాజెక్టు కింద కోల్‌కతా-చెన్నై జాతీయ రహదారి నుంచీ మేనకూరు సెజ్ వరకూ ఫోర్ లేన్ రోడ్డు నిర్మాణానికి రూ. 162 కోట్లు మంజూరైందన్నారు.



సముద్ర నాచు పెంపకం

వాకాడు మండలం కొండూరుపాలెం, అంజలాపురం గ్రామాల సముద్రతీర ప్రాంతంలో సముద్ర నాచు పెంపకానికి అనువుగా వుందని గుర్తించామని మంత్రి ఆనం తెలిపారు. ఈ నెలలోనే పైలెట్ ప్రాజెక్టు ప్రారంభిస్తామన్నారు. జిల్లాలో విద్యా ప్రమాణాలను పెంచడానికి 613 మోడల్ ప్రైమరీ పాఠశాల్లో అన్ని రకాల సదుపాయాలనూ కల్పించడం జరుగుతోందంటూ.. ఈ ఏడాది ప్రతిభ చాటిన విద్యార్థులకు అందించిన సాయం వివరాలు తెలిపారు.

తిరుపతి, తిరుమలకు హంద్రీ నీరు

తెలుగుగంగ ప్రాజెక్టు ద్వారా జిల్లాలో 1.24 లక్షల ఎకరాలకు నీరందిస్తున్నామని మంత్రి చెప్పారు. అల్తూరుపాడు లిఫ్ట్, ఎస్ఎస్ఎల్‌సీ 17 ప్యాకేజీ, మేర్లపాక లిఫ్ట్ పథకాల పనులను పూర్తి చేసి జిల్లాలో 1.44 లక్షల ఎకరాలకు సాగు, 7.50 లక్షల జనాభాకు తాగునీరు అందిస్తామన్నారు. మూలపల్లి లిఫ్ట్ పథకం కింద ఆయకట్టు నీటితో పాటు తిరుపతి, తిరుమలకు తాగునీరు అందించే ప్రయత్నం జరుగుతోందన్నారు. దానికోసం హెచ్ఎన్ఎస్ఎస్ నీవా బ్రాంచి కెనాల్ నుంచీ 4 చెరువులకు, కళ్యాణి డ్యామ్‌కు లిఫ్ట్ ద్వారా నీటిని అందించడానికి రూ. 127 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందాయన్నారు.

రెండు చోట్ల తుడా లేఔట్లు

మధ్య తరగతి ప్రజల కోసం మామండూరు, కీలపట్టు వద్ద తుడ ఆధ్వర్యంలో ఎంఐజీ లే ఔట్లను ప్రతిపాదించామని, ఇపుడు మౌళిక సదుపాయాలు కల్పించే పనులు జరుగుతున్నాయన్నారు. గొల్లవాని కుంటలో క్రికెట్ స్టేడియాన్ని త్వరలో వినియోగంలోకి తెస్తామన్నారు.


గౌరవ వందనం స్వీకరిస్తున్న టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు





ప్రజల భాగస్వామ్యంతో
విస్తృతంగా సనాతన ధర్మప్రచారం

- టీటీడీలో అన్యమత ఉద్యోగులపై క్రమశిక్షణ చర్యలు చేపట్టాం
- ఏఐ టెక్నాలజీతో మరింత త్వరగా శ్రీవారి దర్శనం
- టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడి

తిరుపతి/తిరుపతి (కల్చరల్), ఆగస్టు15 (ఆంధ్రజ్యోతి): ప్రజలందరి భాగస్వామ్యంతో మరింత విస్తృతంగా సనాతన ధర్మ ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తామని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. స్వాతంత్ర్య దిన వేడుకల సందర్భంగా తిరుపతిలోని టీటీడీ ఏడీ భవనంలోని పరేడ్ మైదానంలో శుక్రవారం ఆయన జాతీయ పతాకాన్ని ఎగురవేసి, భద్రతా సిబ్బంది గౌరవవందనాన్ని స్వీకరించి ఉద్యోగులు, భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. భక్తులకు అన్నప్రసాదాలు, శ్రీవారి లడ్డూ ప్రసాదాలను నాణ్యతగా అందిస్తున్నామన్నారు. తిరుమలలో యాంటీ డ్రోన్ వ్యవస్థను ఏర్పాటు చేస్తామన్నారు. తాగునీరు, ఆహారపదార్థాలు, ముడిసరుకులు, నెయ్యి నాణ్యతను ఎప్పటికప్పుడు పరీక్షించేందుకు నూతన ల్యాబ్‌కు స్థలం కేటాయించామన్నారు. టీటీడీలోని కొందరు అన్యమత ఉద్యోగులపై క్రమశిక్షణా చర్యలు చేపట్టామని, వాళ్లకు స్వచ్ఛంద పదవీ విరమణ ఇచ్చేందుకు బోర్డు కూడా ఆమోదం తెలిపిందన్నారు. ఆర్టిఫిషయల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)తో మరింత త్వరగా స్వామి దర్శనం కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. జాతీయ నాయకుల స్ఫూర్తితో భక్తులకు విశేష సేవలు అందిద్దామని టీటీడీ ఈవో శ్యామలరావు పిలుపునిచ్చారు. రానున్న బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు ప్రారంభించామన్నారు. టీటీడీ సేవల్లో సైబర్ మోసాల నియంత్రణకు సైబర్ సెక్యూరిటీ ల్యాబ్ ఏర్పాటు చేస్తామన్నారు. తిరుమలలో భక్తులకు ప్రీమియం, బడ్జెట్ వెయిటింగ్ హాల్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకున్నట్టు వివరించారు. అదనపు ఈవో వెంకయ్య చౌదరి, జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్వో మురళీకృష్ణ, అదనపు సీవీఎస్వో శివకుమార్‌రెడ్డి, ఎఫ్ఏ అండ్ సీఏవో బాలాజీ, సంక్షేమ విభాగం డిప్యూటీ ఈవో ఆనందరాజు తదితరులు పాల్గొన్నారు.

310 మందికి వెండి డాలర్లు

విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన వివిధ విభాగాలకు చెందిన 41 మంది అధికారులు, 278 మంది ఉద్యోగులకు శ్రీవారి వెండి డాలర్‌తోపాటు ప్రశంసాపత్రాన్ని అందించారు. టీటీడీ విద్యాసంస్థల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఎన్‌సీసీ విద్యార్థిని విద్యార్థులు గుర్రాలపై స్వారీ విన్యాసాలు, భద్రతా పరంగా జాగిలాల ప్రదర్శన అబ్బురపరిచాయి. అగ్నిమాపక సిబ్బంది విన్యాసాలు ఆసక్తికరంగా సాగాయి.

రూఫ్‌టాప్ సోలార్‌కు ప్రాధాన్యం: సీఎండీ

తిరుపతి(ఆటోనగర్), ఆగస్టు15(ఆంధ్రజ్యోతి): సదరన్ డిస్కంలో రూఫ్‌టాప్ సోలార్ విద్యుత్‌కు ప్రాధాన్యమిస్తూ, నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నామని ఆ సంస్థ సీఎండీ కె.సంతోషరావు వెల్లడించారు. తిరుపతిలోని సదరన్ డిస్కం కార్యాలయం ప్రాంగణంలో శుక్రవారం ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. 8510 సర్వీసుల ద్వారా 29,535 కిలోవాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి అవుతోందన్నారు. ప్రస్తుతం నారావారిపల్లె సమీప గ్రామాల్లో 1600 సర్వీసులు ఏర్పాటు చేసి 3.5 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతోందన్నారు. ఉత్తమ సర్కిళ్లుగా కడప, తిరుపతి ఎస్ఈలు వెంకటరమణ, సురేంద్రనాయుడులు, సీజీఎం రామమోహనరావు, ఆదిశేషయ్య,శ్రీనివాసులు, ప్రసాద్, జీఎం ఎం.కృష్ణారెడ్డి, శ్రీనివాసులు, ప్రసాద్, సురేంద్ర రావుతోపాటు 9 సర్కిల్స్ ఎస్ఈలు, ఈఈ, డీఈఈఈలు, ఏఈలు, ఏఏవోలు, పలు విభాగాల ఉద్యోగులు ఉత్తమ ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలను సీఎండీ చేతులు మీదుగా అందుకున్నారు. డైరెక్టర్లు కె.గురవయ్య, పి.అయూబ్‌ఖాన్, సీజీఎంలు జె.రమణాదేవి, వరకుమార్, కెఆర్ఎస్ ధర్మజ్ఞాని, జానకిరామ్, ఆదిశేషయ్య, పి.మురళి, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ కె.జనార్దన్ నాయుడు, సీజీఆర్ఎఫ్ ఛైర్‌పర్సన్ శ్రీనివాస ఆంజనేయ మూర్తి తదితరులు పాల్గొన్నారు.



ఉత్తమ అవార్డు అందుకుంటున్న జీఎం కృష్ణారెడ్డి

ఎలక్ట్రీషియన్‌కు బ్రెయిన్ డెడ్

- అవయవదానం చేసిన కుటుంబ సభ్యులు

నాగలాపురం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): నాగలాపురం మండలం వినోభానగరికి చెందిన ఎలక్ట్రీషియన్ గంగన్ రెండు రోజుల కిందట మెట్లపై జారిపడగా.. బ్రెయిన్ డెడ్ అయినట్లు శుక్రవారం చెన్నైలోని జీహెచ్ వైద్యులు నిర్ధారించారు. దీంతో గంగన్ అవయవాలను దానం చేయడానికి అతని భార్య మంజుల అంగీకరించారు. జీహెచ్ వైద్యులు రెండు మూత్రపిండాలు, ఓ ఎముక తీసుకున్నట్లు కుటుంబీకులు తెలిపారు.


గంగన్
(ఫైల్ ఫొటో)

కలెక్టరేట్‌లో తేనీటి విందు
హాజరైన ప్రజాప్రతినిధులు



తిరుపతి(కలెక్టరేట్), ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ ప్రాంగణంలో కలెక్టర్ వెంకటేశ్వర్ తేనీటి(హై టీ) విందు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు, పులివర్తి నాని, తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, జేసీ శుభం బన్సల్, డీఆర్వో నరసింహులు, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు నరసింహయాదవ్, పసుపులేటి హరిప్రసాద్, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ తదితరులు పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

ఉత్తమ సేవలకు పురస్కారం

విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణరెడ్డి శుక్రవారం ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ హర్షవర్ధనరాజు, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహయాదవ్ తదితరులు పాల్గొన్నారు. ప్రశంసాపత్రాలు అందుకుంటున్న వారు..



డీఆర్వో నరసింహులు - భానుప్రకాష్‌రెడ్డి ఆర్డీవో, శ్రీకాళహస్తి - సుజన, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్(తుడా) - జిల్లా వ్యవసాయాధికారి ప్రసాదరావు - సురేంద్రనాయుడు, ఏపీఎస్‌పీడీసీఎల్(ఎస్ఈ)

పోలీసు శాఖ



ఎ.సాధిక్‌అలీ, సీఐ - ప్రియాంక, ఎస్ఐ - ఎంవీ అనిల్‌కుమార్



ఎస్వీఎస్ రాంకిషోర్, సీఐ



ఎం.మురళి, సీఐ - జి.ప్రకాష్‌కుమార్, సీఐ - ఎం.బాబీ, సీఐ



జె.నరేష్, ఎస్ఐ - షేక్ షావలీ, ఎస్ఐ - పి.సునీల్, ఎస్ఐ - సంజీవ్‌కుమార్, సీఐ - ఓ.వెంకటరమణ, పీసీ



తమీమ్ అహ్మద్, సీఐ - ఎన్.వెంకటేశులు, పీసీ - ఆర్.మోహన్, పీసీ - వి.పార్వతమ్మ, డబ్ల్యూఎస్ఐ - కె.ఉష, డబ్ల్యూఎస్ఐ



గౌరి నాయుడు, పీసీ - పురంధర్, పీసీ - ఎస్‌కే రసూల్‌బాబు, హెచ్‌సీ - డి.కృష్ణంరాజు, పీసీ - కె.రమేష్, పీసీ - వై.బాబు, ఏఆర్ హెచ్‌సీ



సుశీలాదేవి, డీపీవో - శోభన్‌బాబు, డీఆర్‌డీఏ పీడీ - డ్వామా పీడీ శ్రీనివాసప్రసాద్ - డీఈవో కుమార్ - ధశరరథరామిరెడ్డి, ఉద్యానశాఖాధికారి - వసంతబాయి, ఐసీడీఎస్ పీడీ - లోకనాథం, జిల్లానైపుణ్యాభివృద్ధి అధికారి - విక్రమ్‌కుమార్‌రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమశాఖాధికారి - రమణప్రసాద్, ఏపీ టీడీసీ (ఆర్డీ)



రమేష్‌బాబు, కలెక్టరేట్ ఏవో - తనూజ, డిప్యూటీ తహసీల్దారు(కలెక్టరేట్) - తేజేశ్వర్‌రెడ్డి, జాయింట్‌కలెక్టర్ సీసీ - వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ గూడూరు - గంగయ్య, డీటీ సివిల్ సప్లయిస్ - రాధాకృష్ణ, కార్పొరేషన్ జూనియర్ అసిస్టెంట్ - మోహన్‌రెడ్డి, డీటీ, కలెక్టరేట్ - నాగార్జున, డీటీ, కలెక్టరేట్ - శ్యామల, సీనియర్ అసిస్టెంట్ కలెక్టరేట్

ఎక్సైజ్ శాఖ



అరుణకుమారి, సీఐ, నాయుడుపేట



బి. జయశంకర్, ఎస్ఐ, తిరుపతి అర్బన్ - కె. చందు, కానిస్టేబుల్, శ్రీకాళహస్తి - కె. నవీన్, ఎస్ఐ, తిరుమల - పి.సురేంద్రబాబు, హెడ్ కానిస్టేబుల్, చిత్తూరు ఎన్‌ఫోర్సుమెంటు విభాగం

పోలీసు శాఖ సేవా పతకాలు



ఉత్తమ సేవా పతకం అందుకుంటున్న ఏఎస్ఐ జి.భాస్కర్



సేవాపతకాలు అందుకుంటున్న ఏఎస్ఐ జె.వెంకటరావు - ఆర్.వినోద్‌కుమార్, సైబర్ క్రైం సీఐ - ఎల్.మునిరత్నంనాయుడు, ఏఎస్ఐ - పి.శ్రీకుమార్‌రెడ్డి, ఏఎస్ఐ



డి.భక్తవత్సలరం రాజు, ఏఎస్ఐ - డి.మల్లికార్జునరావు, ఏఎస్ఐ - డి.ఏడుకొండలు, ఏఆర్ హెచ్‌సీ - ఐ.బ్రహ్మనాయక్, ఏఆర్ హెచ్‌సీ - జి.రమేష్‌బాబు, ఏఆర్ ఎస్ఐ - జి.ప్రసన్నాంజనేయులు, ఏఎస్ఐ - టి.వెంకటరమణయ్య, పీసీ - ఇ.నిర్మల, డబ్ల్యూపీసీ - వెంకటసిద్దారెడ్డి, రిటైర్డ్ హెచ్‌సీ



టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో శ్యామలరావు, అదనపు ఈవో వెంకయ్యచౌదరి నుంచి ప్రశంసాపత్రాలు అందుకుంటున్న వీఎస్వో ఎన్టీవీ రామ్‌కుమార్



అదనపు ఈవో పీఎస్ ఎ.రామచంద్రరావు - తిరుమల విజిలెన్స్ వీఎస్వో ఎ.సురేంద్ర - ఎస్టేట్ ఆఫీసర్ కె.వెంకటేశ్వర్లు - ఆలయ పోటు పేష్కార్ మునిరత్నం - చైర్మన్ పీఎస్ ప్రసన్నకుమార్ - అదనపు ఈవో సీసీ వి.ఉదయ్‌కుమార్ - ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం - అన్నదానం డిప్యూటీఈవో ఎం.రాజేంద్రకుమార్ - డిప్యూటీఈవో వరలక్ష్మి - తిరుపతి ఎలక్ట్రికల్ డీఈ సరస్వతి - డిప్యూటీఈవో సెల్వం - శ్రీనివాసరావు, సీనియర్ అసిస్టెంట్ సీపీఆర్వో ఆఫీస్

చదలవాడ విద్యాసంస్థల్లో స్వాతంత్ర్య వేడుకలు



జెండాకి వందనం సమర్పిస్తున్న చదలవాడ కృష్ణమూర్తి తదితరులు

తిరుపతిరూరల్, ఆగస్టు15 (ఆంధ్రజ్యోతి): రేణిగుంటరోడ్డులోని చదలవాడ విద్యాసంస్థల్లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. టీటీడీ మాజీచైర్మన్, కళాశాల చైర్మన్ డాక్టర్ చదలవాడ కృష్ణమూర్తి మువ్వన్నెల జాతీయ జెండాని ఎగురవేసి వందనం సమర్పించారు. విద్యార్థులు దేశ నాయకుల వేషధారణలతో సందడి చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. సీవీఎస్ కృష్ణమూర్తి చారిటీట్రస్ట్ నిర్వాహకులు సుమలత, కవిత, పద్మసాహితి, గడ్డం వరుణ్ సాయి, ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

రామిరెడ్డిపల్లెలో ఉద్రిక్తత

చంద్రగిరి, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): రామిరెడ్డిపల్లెలో ఉద్రిక్తత నెలకొంది. శుక్రవారం స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా వైసీపీ సర్పంచ్ కొటాల చంద్రశేఖర్‌రెడ్డి పంచాయతీ కార్యాలయానికి చేరుకున్నారు. ఆ సమయంలో టీడీపీ నాయకుడు మురళీధర్‌నాయుడు, కొంతమంది గ్రామస్తులు సార్వత్రిక ఎన్నికల సమయంలో తమపై ఎందుకు దాడి చేయించావని ఆయన్ను నిలదీశారు. దీనిపై ఇరు వర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకొంది. ఇన్‌చార్జ్ సీఐ ఇమ్రాన్ బాషా, ఎస్ఐ అనితలు తమ సిబ్బందితో అక్కడి వెళ్లి ఇరువర్గాల వారిని వారించారు. డీఎస్పీ ప్రసాద్ సర్పంచ్ కొటాల చంద్రశేఖర్‌రెడ్డి, టీడీపీ నాయకుడు మురళీధర్‌నాయుడులను పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చారు. ఇరువురితో శాంతి చర్చలు సాగించారు. ఇంతలో సర్పంచ్ కొటాల చంద్రశేఖర్‌రెడ్డి అపస్మారక స్థితిలో వెళ్లడంతో తిరుపతి రుయాకు పోలీసులు తరలించారు. అక్కడి నుంచి నారాయణాద్రి హాస్పిటల్‌కు తరలించారు. చంద్రగిరి నియోజకవర్గ వైసీపీ కో-ఆర్డినేటర్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆయన్ను పరామర్శించారు.

వెయ్యి అడుగుల త్రివర్ణ పతాకంతో ర్యాలీ



తిరుచానూరు, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు తిరుపతి రూరల్ మండలంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు వెయ్యి అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ నిర్వ హించారు. ప్రధానోపాధ్యాయులు మురళి, ఉపాధ్యాయులు వెంకటముని, అరుణ తదితరులు పాల్గొన్నారు. బ్రాహ్మణపట్టులో సింగిల్ విండో చైర్మన్ చెరుకూరి మధుశేఖర్, తిరుచానూరు ఏఎంసీ వైస్‌చైర్మన్ మునికృష్ణారెడ్డి, తెలుగు యువత నేత సురేంద్రనాయుడు స్వాతంత్ర వేడుకల్లో పాల్గొన్నారు.



తిరుపతిలోని లిటిల్ ఏంజెల్స్ స్కూల్లో జాతీయ నాయకుల వేషధారణలో చిన్నారులు, పక్కన చైర్‌పర్సన్ రమాదేవి

చంద్రగిరి

డి.ఫార్మసీ అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

తిరుపతి, (విద్య), ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): తిరుపతి ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో డి.ఫార్మసీ అడ్మిషన్ల కోసం విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపల్ డాక్టర్ వై.ద్వారకనాథరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 19వ తేదీలోగా చేసుకోవాలని తెలియజేశారు. వివరాలకు పాలిటెక్నిక్ ఫార్మసీ విభాగాన్ని, 9908857585, 9966761446, 9963541557 నెంబర్లలో సంప్రదించాలని వివరించారు.

వెటర్నరీ వర్సిటీలో స్వాతంత్ర్య సంబరాలు



జెండాకి వందనం చేస్తున్న ఇన్‌చార్జి వీసీ

తిరుపతి రూరల్, ఆంధ్రజ్యోతి: ఎస్వీవెటర్నరీ వర్సిటీలో ఇన్‌చార్జి వీసీ ప్రొఫెసర్ జేవీ రమణ, వెటర్నరీ కళాశాలలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ పి.జగపతిరామయ్య జాతీయజెండాను ఎగురవేశారు. రేణిగుంటరోడ్డులోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గ్లోబల్ లా ఇన్‌స్టిట్యూట్‌లో చైర్మన్ డాక్టర్ రామసాని తిప్పారెడ్డి జాతీయజెండాని ఎగురవేశారు.

మువ్వన్నెల రెపరెపలు

ఎర్రావారిపాళెం: స్వాతంత్ర్య వేడుకలు మండలంలో ఘనంగా జరిగాయి. తహసీల్దార్ తహశీల్దార్ పరమేశ్వరస్వామి, ఎంపీడీవో మదన్ మోహన్‌రాజు, ఎంఈవో బాలసుబ్రమణ్యం, ఎస్ఐ బాలకృష్ణ జెండా ఎగురవేశారు.

భాకరాపేట: చిన్నగొట్టిగల్లు మండలంలో తహసీల్దారు భాగ్యలక్ష్మిఎంపీపీ యుగంధర్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు ప్రభాకర్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విశ్వనాథ నాయక్, హెచ్ఎంలు మృదులాదేవి, శివ కుమార్, సీఐ ఇమ్రాన్ బాషా, ఎస్ఐ రాఘవేంద్ర, రేంజర్ వెంకటరమణ, జెండాను ఆవిష్కరించారు.

రామచంద్రాపురం: ఎంపీపీ బ్రహ్మానందరెడ్డి, తహసీల్దారు మధుసూదన్‌రావు, సింగిల్ విండో అధ్యక్షుడు జనార్ధన్ చౌదరి, టీడీపీ అధ్యక్షుడు తిరుమలరెడ్డి, ఎస్ఐ రవీంద్రనాయక్, కమ్మకండ్రిగలో సర్పంచ్ కావ్య, వెరిటాస్ సైనిక్ స్కూల్ వద్ద చైర్మన్ శేషారెడ్డి, ఎంఈవో మార్కొండయ్య నాయుడు జాతీయ జెండాను ఎగురవేశారు.



కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఉత్కృష్ట అవార్డును పీటీసీ ప్రిన్సిపల్ సుబ్రహ్మణ్యం ద్వారా అందుకుంటున్న పీటీసీ కానిస్టేబుల్ రామచంద్ర.. ఉత్తమ సేవా పతకం అందుకుంటున్న పీటీసీ డీఎస్పీ సుకుమారి

ఎస్వీ ప్రాణదానం ట్రస్టుకు రూ.10 లక్షల విరాళం

తిరుమల, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): టీటీడీ ఎస్వీ ప్రాణదానం ట్రస్టుకు శుక్రవారం రూ.10 లక్షలు విరాళంగా అందింది. హైదరాబాద్‌కు చెందిన ముత్తవరపు నాగరాజు విరాళం చెక్‌ను తిరుమలలో టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడికి అందజేశారు.

'మయూర'ంపై సుబ్రమణ్యుడి అభయం



భరణి దీపాన్ని వెలిగిస్తున్న ఉభయదారులు



పట్టు వస్త్రాలు తీసుకొస్తున్న ఎమ్మెల్యే మురళి, వినీల్ దంపతులు

పాకాల, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఊట్లవారిపల్లె ఆనంద గిరి (పాల్యం కొండ)పై వెలసిన వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యం స్వామి ఆడి కృత్తిక ఉత్సవాల్లో శుక్రవారం మయూర వాహనంపై స్వామివారు దర్శనమిచ్చారు. ఉదయం పూజలు ఉభయదారుడు కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సాయంత్రం ఉభయదారులు మద్దినేని శ్రీనివాసులునాయుడు కుటుంబ సభ్యులు భరణి దీపం వెలిగించారు. రాత్రి ఉభయదారులు రాయ సుబ్రహ్మణ్యంనాయుడు కుటుంబ సభ్యులు భారతి శ్రీధర్ ఆధ్వర్యంలో మయూర వాహనంపై స్వామి వారిని ఊరేగించారు. టీడీపీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదాలు.. పదిపుట్లబైలు గ్రామస్తులు భక్తులకు పాలు, మజ్జిగ పంపిణీ చేశారు. ఉత్సవ కమిటీ చైర్మన్ సోంపల్లి చంద్రశేఖర్ నాయుడు, ఈవో యువరాణి, జడ్పీటీసీ పద్మజా రెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ బోయపాటి నాగరాజునాయుడు పాల్గొన్నారు. కాణిపాకం దేవస్థానం తరపున ఈవో పెంచల కిషోర్, అర్చకులు తీసుకొచ్చిన పట్టు వస్త్రాలను పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్, పులివర్తి వినీల్ దంపతులు స్వామికి సమర్పించారు.

ఘనంగా స్వాతంత్ర్య దిన వేడుకలు

చంద్రగిరి, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): చంద్రగిరి మండలంలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ శివ రామ సుబ్బయ్య, సబ్‌రిజిస్ట్రార్ రిజిస్ట్రార్ కొండారెడ్డి, ఎస్ఐ అనిత, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ హేమేంద్రకుమార్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ గౌస్ బాషా, తొండవాడలోని మదర్సాలో ప్రిన్సిపాల్ జాన్ ముబారక్, ఏవో అబ్దుల్ అజీజ్‌లు జాతీయ జెండాను ఎగురవేశారు. చంద్రగిరి సర్పంచ్ రూపారామూర్తి జెండాను ఆవిష్కరించారు. ఎంపీడీవో వెంకటరత్నం, ఈవో చంద్రశేఖర్‌రెడ్డి, పారిశుధ్య కార్మికులకు కిట్‌లు పంపిణీ చేశారు. సబ్ ట్రెజరీ కార్యాలయంలో ఎస్టీవో యోగానందరెడ్డి, డీఎల్వో కొల్లూరి శివకుమార్ జెండా ఎగురవేశారు. చంద్రగిరి ఏరియా ఆస్పత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ అరుణ, అగరాల సచివాలయంలో సర్పంచ్ తుకాకుల భాస్కర్‌రెడ్డి, తొండవాడ సచివాలయంలో సర్పంచ్ మల్లం దీపికారెడ్డి, కళ్యాణీ డ్యామ్ పోలీస్ ట్రైనింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం జెండా జెండా వందనం నిర్వహించారు.

మోహన్‌బాబు విశ్వవిద్యాలయంలో....

ఎ.రంగంపేట సమీపంలో మోహన్‌బాబు విశ్వవిద్యాలయంలో ఎంబీయూ చాన్స్‌లర్ డాక్టర్ ఎం.మోహన్ బాబు, ప్రో-చాన్స్‌లర్ మంచు విష్ణు జెండా వందనం చేశారు.

● చిత్తూరులో ఉమ్మడి జిల్లా సహకార మార్కెటింగ్ సోసైటీ లిమిటెడ్ చైర్మన్ పల్లినేని సుబ్రమణ్యంనాయుడు తన కార్యాలయంలో జెండా వందనం చేసారు. చంద్రగిరిలో వైసీపీ కార్యాలయం వద్ద వైసీపీ కో-ఆర్డినేటర్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, జనసేన పార్టీ కార్యాలయం వద్ద నియోజకవర్గ ఇన్‌చార్జ్ దేవర మనోహర్ జెండా వందనం చేశారు.

పాకాల: ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎమ్మెల్యే పులివర్తి నాని జెండాను ఆవిష్కరించారు. కోర్టులో జూనియర్ సివిల్ జడ్జి పూర్ణిమ దేవి జెండా ఆవిష్క రించారు. జడ్పీటీసీ పద్మజారెడ్డి, తహసీల్దార్ సంతోష్ సాయి, ఎంపీడీవో శశిరేఖ, సీఐ సుదర్శన ప్రసాద్, ప్రిన్సిపాళ్లు రమేష్‌కుమార్, ఉమామహేశ్వరి పాల్గొన్నారు.

తిరుపతిరూరల్: ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ చంద్రమోహన్‌రెడ్డి జాతీయ జెండాని ఎగురవేశారు. జడ్పీటీసీ రత్నమ్మ పాల్గొన్నారు. చిగురువాడలో సర్పంచ్ ప్రదీప్‌కుమార్‌రెడ్డి, దుర్గసముద్రంలో తిరుచానూరు ఏఎంసీ చైర్మన్ మౌనిక త్రివర్ణపతాకాన్ని ఆవిష్కరించారు.



పాకాల డిగ్రీ కళాశాలలో జాతీయ జెండా ఎగురవేసి వందనం చేస్తున్న ఎమ్మెల్యే పులివర్తి నాని



జెండా వందనం చేస్తున్న డాక్టర్ మోహన్‌బాబు, మంచు విష్ణు



చిత్తూరులో జెండా వందనం చేస్తున్న డీసీఎంఎస్ చైర్మన్ సుబ్రమణ్యం నాయుడు

ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రాలు

చంద్రగిరి, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా చంద్రగిరి మండ లంలో పలు విభాగాల అధికారులు ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రాలు అందుకొన్నారు. రెవెన్యూ విభాగంలో మండల సర్వేయర్ సురేష్ బాబు, పంచాయతీ రాజ్ విభాగంలో డీఈఈ మురళీధర్, ఏఈఈ రాజాజీలు, వైద్య విభాగంలో చంద్రగిరి సీహెచ్‌సీ డాక్టర్ స్వర్ణలత కలెక్టర్ నుంచి ఉత్తమ ప్రశంసా పత్రాలు అందుకున్నారు.



ప్రశంసాపత్రాలు అందుకొంటున్న పీఆర్ ఏఈఈ రాజాజీ, డీఈ మురళీధర్, డాక్టర్ స్వర్ణలత

తిరుమలలో స్వాతంత్ర్య వేడుకలు

తిరుమల, ఆగస్టు15(ఆంధ్రజ్యోతి): తిరుమలలో శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో చైర్మన్ బీఆర్ నాయుడు, గోకులం విశ్రాంతి భవనంలో అదనపు ఈవో వెంకయ్య చౌదరి జాతీయ జెండాను ఆవిష్కరించారు. తిరుమలలోని ఎస్వీ హైస్కూల్, పోలీస్‌కాంప్లెక్స్, ఫైర్‌స్టేషన్ తదితర ప్రాంతాల్లోనూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.

మురిసిన మువ్వన్నెల జెండా

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలో శుక్రవారం మువ్వన్నెల జాతీయ జెండా రెపరెపలాడింది. ప్రభుత్వ కార్యాలయాలు, ఆస్పత్రులు, విద్యా సంస్థలు, ప్రైవేటు సంస్థల్లో జెండాను ఎగురవేసి, వందనం చేశారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు.

తుడా కార్యాలయంలో జెండా రెపరెపలు



తిరుపతి అర్బన్, ఆంధ్రజ్యోతి: తుడా కార్యాలయంలో చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి వీసీ శుభం బన్సల్‌తో కలసి మహాత్మాగాంధీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు చేరుకునేందుకు అందరి సహకారం అవసరమని కోరారు. తుడ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. తుడా సెక్రటరీ శ్రీకాంత్ బాబు పాల్గొన్నారు.

● ఆర్టీసీ కార్యాలయంలో..



ఆర్టీసీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఉదయం డీపీటీవో జగదీష్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. పలువురు ఉద్యోగులకు ఉత్తమసేవా పత్రాలు అందజేశారు.

శాప్ ఆధ్వర్యంలో...



శ్రీనివాస క్రీడా సముదాయంలో పంద్రాగస్టు వేడుకలు శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. బాలబాలికలు జాతీయగీతం ఆలపించారు. మిఠాయిలు పంచిపెట్టారు. డీఎస్‌డీవో శశిధర్, కోచ్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

అర్బన్ తహసీల్దార్ కార్యాలయంలో...

తిరుపతి అర్బన్ మండల తహసీల్దార్ సురేష్‌బాబు ఆధ్వర్యంలో జెండా పండుగను ఘనంగా జరుపుకున్నారు. కార్యాలయ ఆవరణలో మువ్వన్నెల పతాకాన్ని ఎగురవేసి, వందనం చేశారు. చాక్లెట్స్ పంపిణీ చేసి, సాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. డీటీలు కిరణ్, రామచంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

జనసేన ఆధ్వర్యంలో...



ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు నివాసం వద్ద జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు పి.హరి ప్రసాద్, నగరాధ్యక్షుడు రాజారెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. మహనీయుల త్యాగాలను స్మరించుకుని మిఠాయిలు పంచిపెట్టారు.

కలెక్టరేట్‌లో..



క్యాంపు కార్యాలయంలో జెండా ఎగురవేసి వందన సమర్పణ చేస్తున్న కలెక్టర్ వెంకటేశ్వర్

తిరుపతి(కలెక్టర్), ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): కలెక్టరేట్‌లో కలెక్టర్ వెంకటేశ్వర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అధికారులు తమకు కేటాయించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తే రాష్ట్రం అభివృద్ధి వైపు పరుగులు తీస్తుందన్నారు. జేసీ శుభం బన్సల్, డీఆర్వో నరసింహులు పాల్గొన్నారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ వెంకటేశ్వర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

నగరపాలక సంస్థలో..



జెండా వందనంలో పాల్గొన్న మేయర్ శిరీష, కమిషనర్ మౌర్య

తిరుపతి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : నగరపాలక సంస్థ కార్యాలయంలో మేయర్ డాక్టర్ శిరీష త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. కమిషనర్ ఎన్.మౌర్య, డిప్యూటీ మేయర్లు ఆర్సీ మునికృష్ణ, ముద్ర నారాయణ, కార్పొరేటర్లు ఎస్కే బాబు, నారాయణ, నరేంద్ర, శైలజ, రేవతి, కాంచన, అధికారులు పాల్గొని జెండా వందనం చేశారు. ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు సర్టిఫికెట్లు అందజేశారు. మేయర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ దేశాన్ని అభివృద్ధి చేసేందుకు కంకణబద్దులు కావాలని కోరారు. కమిషనర్ మౌర్య మాట్లాడుతూ పేదరికాన్ని నిర్మూలించాలనే ప్రభుత్వ లక్ష్యానికి అందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్‌తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతుమాధవ్, రవి, డీసీపీ ఖాన్, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర పాల్గొన్నారు.

● పలు డివిజన్లలో..

నగరంలోని పలు డివిజన్ల సచివాలయాల్లో త్రివర్ణ పతాకాలు రెపరెపలాడాయి. 35వ డివిజన్ సచివాలయంలో డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ జెండా ఆవిష్కరణ చేశారు. దేశాన్ని మరింత ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు అందరం కలిసికట్టుగా కృషి చేద్దామని ఆయన చెప్పారు. డివిజన్ నాయకులు ఎస్వీఎం శ్రీధర్, శ్రీలక్ష్మి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బార్ టెండర్లకు బాయ్‌కాట్

కొత్త పాలసీ నేపథ్యంలో యజమానుల నిర్ణయం

తిరుపతి, ఆగస్టు15(ఆంధ్రజ్యోతి): కొత్త పాలసీ వల్ల నష్టాలే ఎక్కువ ఉండటంతో టెండర్లు బహిష్కరించాలని యజమానులు నిర్ణయించారు. ఈ మేరకు శుక్రవారం రాత్రి తిరుపతిలో సమావేశమయ్యారు. స్టాక్ కొనుగోలుపై వైన్ షాప్ కన్నా 15 శాతం ఎక్కువ పడటం వల్ల నెలకు రూ.15లక్షల వరకు నష్టం వస్తుందని భావించి రాష్ట్ర వ్యాప్తంగా టెండర్లను బహిష్కరిస్తున్నారని ఓ బార్ అధినేత కంకణాల రజనీకాంత్ నాయుడు చెప్పారు. ఒక సీరియల్ నెంబరుకు కనీసం 4 టెండర్లు వేస్తేనే స్వీకరిస్తారని తద్వారా రూ20లక్షలు అదనంగా భారం పడుతుందన్నారు. ఎమ్మార్పీ కన్నా అధికంగా మద్యం కొనుగోలు చేయాల్సి ఉందన్నారు. ఈ ప్రకారం ఎక్కువకు అమ్మితే.. పర్మిట్ల రూమ్‌లకు అనుమతి నేపథ్యంలో బార్లు దెబ్బతింటాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బార్ల యాజమాన్యం తీసుకున్న నిర్ణయాన్ని తిరుపతిలోనూ పాటించాలని ప్రహ్లాద రెడ్డి కోరారు.



జెండా ఆవిష్కరిస్తున్న పీసీ రాయలు, సామంచి శ్రీనివాస్

కస్తూర్బాగాంధీ కేంద్ర ట్రస్టు ఆధ్వర్యంలో..

తిరుపతి అర్బన్, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): గాంధీ రోడ్డులోని కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్టు కార్యాలయం వద్ద పంద్రాగస్టు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ట్రస్టు చైర్మన్ డాక్టర్ పి.సి.రాయలు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్ హాజరయ్యారు. ముందుగా మహాత్మా గాంధీ చిత్రపటానికి నివాళి అర్పించారు. అనంతరం జెండాను ఆవిష్కరించి, వందన సమర్పణ చేశారు. మిఠాయిలు పంచిపెట్టారు. పేదలకు అన్నదానం, దుస్తులు పంపిణీ చేశారు. డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ, మదుసూదన్‌రెడ్డి, కృష్ణమూర్తి, సుబ్రహ్మణ్యంరెడ్డి, ఉమాపతినాయుడు పాల్గొన్నారు.

ఆస్పత్రుల్లో..



దివ్యాంగ చిన్నారులకు చాక్లెట్లు పంచి పెడుతున్న బర్డ్ డైరెక్టర్ జగదీష్

తిరుపతి(వైద్యం), ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): తిరుపతిలోని పలు ప్రభుత్వ ఆస్పత్రులు, వైద్య కళాశాలల్లో స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. బర్డ్ ఆస్పత్రి ఆవరణలో డైరెక్టర్ డాక్టర్ జగదీష్ జాతీయ జెండా ఎగుర వేసి గౌరవ వందనం చేశారు. ఆస్పత్రిలోని దివ్యాంగ చిన్నారులకు చాక్లెట్లు, స్వీట్లు పంచి పెట్టారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో డీఎంహెచ్‌వో బాలకృష్ణనాయక్, ఎస్వీ వైద్య కళాశాలలో ప్రిన్సిపాల్ రవిప్రభు, రుయా, ప్రసూతి ఆస్పత్రుల్లో సూపరింటెండెంట్లు రాధ, ప్రమీల, స్విమ్స్‌లో డైరెక్టర్ ఆర్వీకుమార్, శ్రీపద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో డైరెక్టర్ శ్రీనాథ్‌రెడ్డి, ఈఎస్ఐ ఆస్పత్రిలో మెడికల్ సూపరింటెండెంట్ శ్యాంబాబు జాతీయ జెండాను ఎగురవేశారు. ఉత్తమ సేవలు అందించిన సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. కాంగ్రెస్ నగర అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేతలు రుయాస్పత్రిలో నిరోగులకు పండ్లు, రొట్టెలు అందజేశారు. కాంగ్రెస్ నేతలు మురళీకృష్ణ, శివశంకర్, సుప్రజా తదితరులు పాల్గొన్నారు.

టాస్క్‌ఫోర్స్ కార్యాలయంలో..



మంగళం, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): కపిలతీర్థం వద్ద ఉన్న టాస్క్‌ఫోర్సు కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. టాస్క్‌ఫోర్సు ఎస్పీ శ్రీనివాస్ జెండా ఆవిష్కరించి, గౌరవ వందనం చేశారు. సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేశారు. సీసీఎఫ్ కార్యాలయంలో సీసీఎఫ్ సెల్వం జెండా ఆవిష్కరించారు. డీఎఫ్‌వో కార్యాలయంలో డీఎఫ్‌వో వివేక్ జెండా ఆవిష్కరించారు. జూపార్కులో ఏసీఎఫ్ నాగభూషణం జెండా ఆవిష్కరించారు. బయోట్రిమ్‌లో సెల్వి కల్బరిస్టు నరేందిరన్ జెండా ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు.

టౌన్ బ్యాంకులో..

తిరుపతి(రవాణా), ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): తిరుపతి కోఆపరేటివ్ బ్యాంకులో చైర్మన్ కేతం జయచంద్రారెడ్డి జెండా ఎగురవేసి, గౌరవ వందనం చేశారు.

ఆర్టీఏ కార్యాలయంలో..: ఆర్టీఏ కార్యాలయంలో జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ ఆధ్వర్యంలో జెండా ఎగురవేసి గౌరవ వందనం చేశారు.



ఆర్టీఏ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న మురళీమోహన్

IN THE COURT OF THE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE :: TIRUPATI
O.S.NO. 1094 / 2023

Annangi Janardhana ...Plaintiff
V/s
V. Punya Koti ...Defendant

SUMMONS TO DEFENDENT

V. Punya Koti S/o V. Venkateson, D.No.18-4-21, Railway Colony, Tirupati town & District

Please take summons that the plaintiff filed the above suit for recovery of money and the same is posted for your appearance. So, you are hereby called upon to appear before the Honourable Court on 11.09.2025 at 10.30 a.m., failing which the matter will be decided exparte.

Hearing Date: 11.09.2025
//by order of the court//

K.J.P.REDDAIAH
GALI SREENIVASULU
Advocates for Plaintiff, Tirupati

యూనివర్సిటీల్లో..



ఎస్వీయూలో పతాకావిష్కరణ చేస్తున్న వీసీ అప్పారావు

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): తిరుపతిలోని యూనివర్సిటీలు, కాలేజీల్లో స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. ఎస్వీయూలో నెహ్రూ ప్లాజా వేదికగా చేపట్టిన వేడుకల్లో వీసీ అప్పారావు పతాకావిష్కరణ చేశారు. రిజిస్ట్రార్ భూపతి నాయుడు పాల్గొన్నారు. పద్మావతి వర్సిటీలో వీసీ ఉమ, రిజిస్ట్రార్ రజని పాల్గొన్నారు. వేద వర్సిటీలో వీసీ రాణిసదాశివమూర్తి, రిజిస్ట్రార్ భాస్కరుడు పాల్గొన్నారు. సంస్కృత వర్సిటీలో వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి, రిజిస్ట్రార్ వెంకట నారాయణరావు పాల్గొని జాతీయ పతాకావిష్కరణ చేశారు. పద్మావతి డిగ్రీ కాలేజీలో ప్రిన్సిపాల్ నారాయణమ్మ జాతీయ పతాకావిష్కరణ చేశారు. పద్మావతి జూనియర్ కాలేజీలో ప్రిన్సిపాల్ డాక్టర్ భువనేశ్వరీదేవి జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఎస్వీయూ క్యాంపస్ స్కూల్లో వీసీ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడు పాల్గొన్నారు. క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేసి అభినందించారు.

స్వాతంత్ర్య ఫలాలు అందరికీ అందాలి



ఎస్పీ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న ఏఎస్పీ వెంకట్రావు

తిరుపతి(నేరవిభాగం), ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య పలాలు ప్రతి ఒక్కరికీ అందాలని జిల్లా అదనపు ఎస్పీ వెంకట్రావు(అడ్మిన్) పేర్కొన్నారు. ఎస్పీ కార్యాలయంలో శుక్రవారం ఆయన జెండా ఆవిష్కరించారు. అవినీతి నిరోధక శాఖ కార్యాలయంలో అదనపు ఎస్పీ విమలకుమారి, సీఐడీ కార్యాలయంలో డీఎస్పీ వేణుగోపాల్, విజిలెన్సు కార్యాలయంలో ఎస్పీ కరీముల్లా షరీఫ్, జిల్లా పౌరసరఫరాల శాఖ కార్యాలయంలో డీఎస్ఓ శేషాచలం రాజు, మైన్స్ విభాగంలో ఏడీ బాలాజీ నాయక్ జెండా ఆవిష్కరించారు. తిరుపతి డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ భక్తవత్సలం, మహిళా స్టేషన్ వద్ద డీఎస్పీ శ్రీలత, అలిపిరి స్టేషన్ వద్ద సీఐ రాంకిషోర్, వెస్ట్ స్టేషన్ వద్ద సీఐ మురళీమోహన్, వర్సిటీ స్టేషన్ వద్ద సీఐ రామయ్య, తిరుపతి రూరల్ స్టేషన్ వద్ద సీఐ చిన్నగోవిందుతో కలిసి డీఎస్పీ ప్రసాద్ జెండా ఆవిష్కరించారు. జీఎస్టీ, ఆదాయ పన్ను శాఖ కార్యాలయాల వద్ద జెండా ఆవిష్కరించారు.

In The Court of the III Addl. Civil Judge (Junior Division), Tirupati
O.S.No. 712/2024

Andhra Pradesh Grameena Bank (erstwhile) Saptagiri Grameena Bank, Prakasam Road, Branch, Tirupati ..Plaintiff
Vs
Lalitha Bhuvaneswari Dwacra Sangam and 9 Others ...Defendants 1 to 10

Summons to Defendants No.1, 3, 4, 5, 7 and 8

D1) Lalitha Bhuvaneswari Sangam Rep. by its 1st leader R.Sakunthala Bai and 2nd Leader T.parimala, D.No. 13-2/258 /A, Chinnakapu St., Tirupati Town
D3) T.Parimala W/o T.Chalapathi, D.No. 13-2/258 /A, Chinnakapu St., Tirupati Town
D4) B.Venkatavasantha Kumari W/o Srinivasa Rao, D.No.14-1-96, Nehru Street, Tirupati Town & Dist., A.P.
D5) P.Jayasree W/o P.Gopi, D.No.14-1-96/B, Nehru Street, Tirupati Town
D7) P.Padma Priya W/o P.Mohanrami Reddy, D.No.12-4-50, Bandla Street, Tirupati Town
D8) B.Lakshmi Kanthamma W/o Nimma Rao, D.No.14-1-96/B, Nehru Street, Tirupati Town

Please take Notice that the above suit filed against you and some others for recovery of Bank loan availed by you. The above suit stood posted to 10.09.2025 for your's appearance if you got any objection you may appear before the above said Hon'ble court at 10.30 A.M. on 10.09.2025 either in person or through an Advocate and file your obejctions if any, if you fail to do so the matter will be decided exparte.

This is the Orders of the Hon'ble Court
Hearing Date: 10.09.2025

SALVA RAJENDRA RAJU
Advocate for Plaintiff, Tirupati

స్వాతంత్ర్య వేడుకలు





మహిళలకు సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న వెంకటరత్నం నాయుడు, సదరన్ డిస్కం కార్యాలయంలో జాతీయ పతాకం ఆవిష్కరిస్తున్న సీఎండీ కె.సంతోషరావు

తిరుపతి(ఆటోనగర్), ఆగస్టు15(ఆంధ్రజ్యోతి): తిరుపతి రైల్వే స్టేషన్, బీఎస్ఎన్ఎల్, విద్యుత్ కార్యాలయాలతో పాటు రాస్‌లో స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. రైల్వేస్టేషన్‌లో స్టేషన్ డైరెక్టర్ కుప్పాల సత్యనారాయణ. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎస్ఎంఆర్ డాక్టర్ చిన్నప్పరెడ్డి, ఈశ్వర్, ప్రభాకర్ పాల్గొన్నారు. బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో ప్రిన్సిపల్ జీఎం సి.అమరేంద్రరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అధికారులు వెంకోబరావు, జయశంకర్, ఆర్వీ నాయుడు పాల్గొన్నారు. రాస్ కార్యాలయంలో ప్రధాన కార్యదర్శి ఎస్.వెంకటరత్నం నాయుడు పతాకావిష్కరణ చేశారు. పలువురికి సర్టిఫికెట్లు, దుప్పట్లు, చేతికర్రలు, ఓ బాధితురాలికి లక్ష రూపాయల చెక్కు అందించారు. విద్యుత్ ఎస్ఈ కార్యాలయంలో ఎస్ఈ సురేంద్రనాయుడు, తిరుపతి టౌన్ ఈఈ, రూరల్ కార్యాలయాల్లో ఈఈలు చంద్రశేఖరరావు, చిన్నరెడ్డెప్ప జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.



మంత్రి నుంచి అవార్డు అందుకుంటున్న విద్యుత్ ఎస్ఈ సురేంద్రనాయుడు



→ ఉత్తమ సర్కిల్ అవార్డు అందుకుంటున్న కడప ఎస్ఈ వెంకటరమణ



ప్రశంసాపత్రం అందుకుంటున్న తిరుపతి క్రైం స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ మునిరాజా



ప్రశంసాపత్రం అందుకుంటున్న తిరుమల ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు



కలెక్టర్ నుంచి అవార్డు తీసుకుంటున్న జీఎస్‌డబ్ల్యూ కో-ఆర్డినేటర్ జగదీష్



పంద్రాగస్టు సాంస్కృతిక కార్యక్రమాల్లో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి నుంచి మొదటి బహుమతి అందుకుంటున్న విశ్వం విద్యా సంస్థల విద్యార్థులు



స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని టీటీడీ శిల్ప కళాశాల విద్యార్థి కె. తేజ రూపొందించిన మహాత్మా గాంధీ రూప చిత్రం

ఇస్కాన్‌లో శాస్త్రోక్తంగా పూజలు

తిరుపతి(కల్చరల్), ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి) : తిరుపతిలోని ఇస్కాన్ టెంపుల్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా తొలి రోజైన శుక్రవారం పూజాది కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం మంగళహారతితో ఆరంభించి గోపూజ మహోత్సవాన్ని వేడుకగా జరిపారు. రాధాకృష్ణులు, గోపికలకు ప్రత్యేక అలంకరణలు చేసి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. కర్పూర హారతులు సమర్పించి భక్తాదులకు దర్శన భాగ్యం కల్పించారు. దర్శనం కోసం వచ్చిన భక్తులతో ఆలయం నిండిపోయింది. సాయంత్రం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

మహిళలకు పట్టు చీరల పంపిణీ



మహిళలకు చీరలు పంపిణీ చేసిన రవినాయుడు, జేబీ శ్రీనివాస్ తదితరులు

తిరుపతి, ఆగస్టు15(ఆంధ్రజ్యోతి) : శ్రావణమాసం మూడవ శుక్రవారాన్ని పురస్కరించుకుని టీడీపీ నేత, 2వ క్లస్టర్ ఇన్‌చార్జి జేబీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో 200 మంది మహిళలకు పట్టుచీరలు అందించారు. శాప్ చైర్మన్ రవినాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని 5 నుంచి 9వ డివిజన్లకు చెందిన మహిళలకు చీరలు, సారె పంపిణీ చేశారు. రవినాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో మహిళలు మహలక్ష్మిలా ఉండాలని, ఇందులో భాగంగానే ఆర్టీసీలో ఉచిత ప్రయాణం ప్రారంభించామని చెప్పారు. వైసీపీ మహిళా నేత రోజా కూడా ఉపయోగించుకోవచ్చునని ఎద్దేవా చేశారు. జేబీ శ్రీనివాస్ మాట్లాడుతూ తిరుపతి వైసీపీ మహిళా నేతలు ఆర్టీసీ బస్సు ఎక్కి ఉచిత బస్సు ఎక్కడ? అని హంగామా చేశారని, ఇప్పుడు వారు కూడా వినియోగించుకోవచ్చునని తెలిపారు. నగర ప్రధాన కార్యదర్శి మహేష్ యాదవ్, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు పురస్కారం

విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణరెడ్డి శుక్రవారం ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ హర్షవర్ధనరాజు, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహయాదవ్ తదితరులు పాల్గొన్నారు. ప్రశంసాపత్రాలు అందుకుంటున్న వారు..



డీఆర్వో నరసింహులు - భానుప్రకాష్‌రెడ్డి ఆర్డీవో, శ్రీకాళహస్తి - సుజన, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్(తుడా) - జిల్లా వ్యవసాయాధికారి ప్రసాదరావు - సురేంద్రనాయుడు, ఏపీఎస్‌పీడీసీఎల్(ఎస్ఈ)

పోలీసు శాఖ



ఎస్వీఎస్ రాంకిషోర్, సీఐ



ఎ.సాధిక్‌అలీ, సీఐ - ప్రియాంక, ఎస్ఐ - ఎంవీ అనిల్‌కుమార్



ఎం.మురళి, సీఐ - జి.ప్రకాష్‌కుమార్, సీఐ - ఎం.బాబీ, సీఐ



జె.నరేష్, ఎస్ఐ - షేక్ షావలీ, ఎస్ఐ - పి.సునీల్, ఎస్ఐ - సంజీవ్‌కుమార్, సీఐ - ఒ.వెంకటరమణ, పీసీ



తమీమ్ అహ్మద్, సీఐ - ఎన్.వెంకటేశులు, పీసీ - ఆర్.మోహన్, పీసీ - వి.పార్వతమ్మ, డబ్ల్యూఏ ఎస్ఐ - కె.ఉష, డబ్ల్యూఏ ఎస్ఐ



గౌరి నాయుడు, పీసీ - పురంధర్, పీసీ - ఎస్‌కే రసూల్‌బాబు, హెచ్‌సీ - డి.కృష్ణంరాజు, పీసీ - కె.రమేష్, పీసీ - వై.బాబు, ఏఆర్ హెచ్‌సీ



సుశీలాదేవి, డీపీవో - శోభన్‌బాబు, డీఆర్‌డీఏ పీడీ - డ్వామా పీడీ శ్రీనివాసప్రసాద్ - డీఈవో కుమార్ - ధశరథరామిరెడ్డి, ఉద్యానశాఖాధికారి - వసంతబాయి, ఐసీడీఎస్ పీడీ - లోకనాథం, జిల్లానైపుణ్యాభివృద్ధి అధికారి - విక్రమ్‌కుమార్‌రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమశాఖాధికారి - రమణప్రసాద్, ఏపీ టీడీసీ (ఆర్డీ)



రమేష్‌బాబు, కలెక్టరేట్ ఏవో - తనూజ, డిప్యూటీ తహసీల్దారు(కలెక్టరేట్) - తేజేశ్వర్‌రెడ్డి, జాయింట్‌కలెక్టర్ సీసీ - వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ గూడూరు - గంగయ్య, డీటీ సివిల్ సప్లయిస్ - రాధాకృష్ణ, కార్పొరేషన్ జూనియర్ అసిస్టెంట్ - మోహన్‌రెడ్డి, డీటీ, కలెక్టరేట్ - నాగార్జున, డీటీ, కలెక్టరేట్ - శ్యామల, సీనియర్ అసిస్టెంట్ కలెక్టరేట్

ఎక్సైజ్ శాఖ



అరుణకుమారి, సీఐ, నాయుడుపేట



బి. జయశంకర్, ఎస్ఐ, తిరుపతి అర్బన్ - కె. చందు, కానిస్టేబుల్, శ్రీకాళహస్తి - కె. నవీన్, ఎస్ఐ, తిరుమల - పి.సురేంద్రబాబు, హెడ్ కానిస్టేబుల్, చిత్తూరు ఎన్‌ఫోర్సుమెంటు విభాగం

పోలీసు శాఖ సేవా పతకాలు



ఉత్తమ సేవా పతకం అందుకుంటున్న ఏఎస్ఐ జి.భాస్కర్



సేవాపతకాలు అందుకుంటున్న ఏఎస్పీ జె.వెంకటరావు - ఆర్.వినోద్‌కుమార్, సైబర్ క్రైం సీఐ - ఎల్.మునిరత్నంనాయుడు, ఏఎస్ఐ - పి.శ్రీకుమార్‌రెడ్డి, ఏఎస్ఐ



డి.భక్తవత్సలరం రాజు, ఏఎస్ఐ - డి.మల్లికార్జునరావు, ఏఎస్ఐ - డి.ఏడుకొండలు, ఏఆర్ హెచ్‌సీ - ఐ.బ్రహ్మనాయక్, ఏఆర్ హెచ్‌సీ - జి.రమేష్‌బాబు, ఏఆర్ ఎస్ఐ - జి.ప్రసన్నాంజనేయులు, ఏఎస్ఐ - టి.వెంకటరమణయ్య, పీసీ - ఇ.నిర్మల, డబ్ల్యూపీసీ - వెంకటసిద్ధారెడ్డి, రిటైర్డ్ హెచ్‌సీ



టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో శ్యామలరావు, అదనపు ఈవో వెంకయ్యచౌదరి నుంచి ప్రశంసాపత్రాలు అందుకుంటున్న వీఎస్వో ఎన్టీవీ రామ్‌కుమార్



అదనపు ఈవో పీఎస్ ఎ.రామచంద్రరావు - తిరుమల విజిలెన్స్ వీఎస్వో ఎ.సురేంద్ర - ఎస్టేట్ ఆఫీసర్ కె.వెంకటేశ్వర్లు - ఆలయ పోటు పేష్కార్ మునిరత్నం - చైర్మన్ పీఎస్ ప్రసన్నకుమార్ - అదనపు ఈవో సీసీ వి.ఉదయ్‌కుమార్ - ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం - అన్నదానం డిప్యూటీఈవో ఎం.రాజేంద్రకుమార్ - డిప్యూటీఈవో వరలక్ష్మి - తిరుపతి ఎలక్ట్రికల్ డీఈ సరస్వతి - డిప్యూటీఈవో సెల్వం - శ్రీనివాసరావు, సీనియర్ అసిస్టెంట్ సీపీఆర్వో ఆఫీస్

పుత్తూరు వార్తలు

మహిళా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



జెండా ఆవిష్కరణలో ఎమ్మెల్యే భానుప్రకాష్

పుత్తూరు టౌన్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): మహిళల సంక్షేమం, ఆర్థిక ప్రగతి కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ అన్నారు. విజయవాడలో సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొనాల్సి ఉండగా శుక్రవారం పట్టణంలోని ఆర్టీసీ డిపోలో ఉదయం స్త్రీశక్తి పథకాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహిళలు, బాలికలు, ట్రాన్స్ జెండర్లు రాష్ట్రంలో ఎక్కడికైన ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చని తెలిపారు. సీఎం చంద్రబాబుకు నగరి నియోజక వర్గం తరుపున మహిళలతో కలిసి థ్యాంక్యూ సీఎం సార్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం ఆర్టీసీ బస్సులో ప్రయాణించి, మహిళలకు ఉచిత బస్సు టికెట్‌ను అందజేశారు. ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ మంగమ్మ, యూనియన్ నాయకులు శివశంకర్‌రాజు, జయచంద్ర, సుందరం, టీడీపీ నాయకులు జీవరత్నం నాయుడు, మాధవనాయుడు, ధనపాల్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

సదాశివేశ్వర ఆలయ పాలకమండలి సభ్యులకు సన్మానం



పుత్తూరు టౌన్, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): కామాక్షి సమేత సదాశివేశ్వరస్వామి ఆలయ పాలక మండలి సభ్యులను టీడీపీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఆదివారం టీడీపీ కార్యాలయంలో ఆలయ పాలక మండలి సభ్యులు శ్రీధర్, వాణి, చిలకమ్మను పూల మాల వేసి, శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.టీడీపీ పట్టణ అధ్యక్షుడు జీవరత్నం నాయుడు, కార్యదర్శి ధనపాల్, రూరల్ నాయకులు కరుణాయాదవ్, ఈశ్వర్‌యాదవ్, హేమాద్రి, దశరథరామయ్య, అంకయ్య, మధు, గిరిబాబు, కనకయ్య, రమేష్, జానకిరామయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేతో సదాశివ కోన పాలకవర్గం



వడమాలపేట, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి):మండల పరిధిలోని సదాశివకోన సదాశివేశ్వర స్వామి దేవస్థానం పాలకవర్గాన్ని నియమిస్తూ దేవదాయ శాఖ అధికారులు ఉత్తర్వులు జారీచేశారు. ఎమ్మెల్యే భానుప్రకాష్ ప్రతిపాదనల మేరకు చైర్మన్‌గా డి. శ్రీధర్‌వర్మ, సభ్యులుగా యాదాల సురేష్‌కుమార్, మంజులాదేవి, మునిరాజ, శివకుమార్, రాజేశ్వరి, సుబ్బమ్మ, మునిశంకరయ్య, తులసిమ్మను నియమించారు. ఈనెల 21న గురువారం సదాశివకోనలో ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ సందర్భంగా పాలకమండలిలో అవకాశం కల్పించిన ఎమ్మెల్యే భానుప్రకాష్‌కు తిరుపతిలోని ఆయన నివాసంలో కృతజ్ఞత తెలుపుతూ ఆయన్ను సన్మానించారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం



బధిర పాఠశాలలో జెండా ఆవిష్కరిస్తున్న విజయబాబు

పుత్తూరు అర్బన్, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): మండలంలో స్వా తంత్ర్య దినత్సోవాన్ని వాడవాడల్లో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం పుత్తూరు పట్టణంలోని ఆర్టీసీ డిపో గ్యారేజీలో ఎమ్మెల్యే భానుప్రకాష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. సిబ్బందికి స్వీట్లు పంచిపెట్టారు. జనసేన నాయకుడు మహేష్, టీడీపీ నాయకుడు జీవరత్నం నాయుడు, గణేష్, ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్ మంగమ్మ, సిబ్బంది పాల్గొన్నారు. పత్తూరులోని సబ్ కోర్టులో సీనియర్ సివిల్ జడ్జి రాఘవేంద్ర ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. మున్సిపల్ కా ర్యాలయంలో మున్సిపల్ చైర్మన్ హరి, కమిషనర్ మంజునాథ్ గౌడ, వైస్ చైర్మన్లు జయప్రకాష్, శంకర్, ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. పట్టణంలోని చర్చి కాంపౌండ్‌లో ఉన్న బధిర పాఠశాలలో టీడీపీ రాష్ట్ర కార్యానిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయ్‌బాబు ఆధ్వర్యంలో జాతీయజెండాను ఆవిష్కరించారు. ధనపాల్, మధుసూదనరాజు, జలకం నవీన్, పాండురంగయ్య, రమేష్, కిషోర్ రెడ్డి తదతరులు పాల్గొన్నారు.

పుత్తూరు (ఆంధ్రజ్యోతి): మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, పభుత్వ కార్యాలయాల్లో ఆయా శాఖాధికారులు మువ్వెన్నెల జెండాను ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. నేటి తరం యువకులు పరాయిపాలన మీద ప్రాణాలు ఫణంగా పెట్టి స్వాతంత్ర్యం సాధించిన సమర యోధుల జీవిత గాథలను గుర్తు చేసుకోవాలని వక్తలు కోరారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ చంద్రమౌళి, అధ్యాపకులు, వాకర్స్ అసోసియేషన్ భవనంలో డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి, కెఎల్ఎన్‌మూర్తి, గ్యాస్ ఏజెన్సీలో రవికుమార్ తదితరులు జెండాలను ఆవిష్కరించారు.

వడమాలపేట(ఆంధ్రజ్యోతి): మండలంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రెవెన్యూ కార్యలయంలో తాహసీల్దార్ జరీనా జాతీయ పతాకాన్ని ఎగురవేసి పోలిస్ స్టేషన్లో ఎస్ ఐ ధర్మారెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురువేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో వైద్యులు హర్షవర్ధన్, చక్రపాణిలు జెండా ఆవిష్కరించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలలో జాతీయ పతాకాన్ని ఎగురువేశారు. విద్యార్థుల కు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. అంబేద్కర్ యువజన సంఘం నాయకులు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

తహసీల్దార్ జరీనాకు ఉత్తమ సేవా పురస్కారం





వడమాలపేట,ఆగస్టు 15(ఆంధ్ర జ్యోతి): వడమాలపేట తహసీల్దార్ జరీనా కలెక్టర్ వెంకటేశ్వర్ చేతుల మీదుగా ఉత్తమ తహసీల్దార్ పురస్కారాన్ని అందుకున్నారు. స్వాతంత్రం దినోత్సవం సందర్భంగా తిరుపతిలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ చేతులు మీదుగా ఉత్తమ పురస్కారం అందుకొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ... అవార్డు రావడంతో మరింతగా బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తానని చెప్పారు.

పుత్తూరు(ఆంధ్రజ్యోతి): మండల రెవెన్యూ కార్యాలయ ఏఎస్వో మునికృష్ణయ్యకు ఉత్తమ సేవా పతకాన్ని కలెక్టర్ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా అందుకున్నారు.

మహిళలకు పెద్దపీట: పాశిం



ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

గూడూరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ అన్నారు. శుక్రవారం గూడూరు ఆర్టీసీ బస్టాండులో స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ ఆవిర్భావం నుంచి మహిళలకు పెద్దపీట వేస్తోందన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను సీఎం చంద్రబాబు అమలు పరుస్తూ మహిళ అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు పరుస్తు న్నారన్నారు. సూపర్‌సిక్స్‌లో ఇప్పటికే 5 పథకాలను అమలుచేయడం జరిగిం దన్నారు. ఇందులో తల్లికి వందనం, దీపం, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి సంక్షేమ పథకాల్లో మహిళలకే ప్రాధాన్యం కల్పించార న్నారు. స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలు పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సీటీ ఆర్డనరి, మెట్రో ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్ సర్వీసుల్లో ఉచితంగా ప్రయాణం చేయవచ్చు న్నారు. కార్యక్రమంలో డీఎస్పీ గీతాకుమారి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఆర్టీసీ డీఎం వెంకటేశ్వర్లు, నాయకులు నెల్లబల్లి భాస్కర్‌రెడ్డి, కిషోర్ నాయుడు, ఆరికట్ల మస్తాన్ నాయుడు, వెంకటేశ్వర్లురాజు, మట్టం శ్రావణి, లీలావతి, అబ్దుల్‌రహీం, బిల్లు చెంచురామయ్య, నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి, అల్లూరు కరుణాకర్‌రెడ్డి, పట్టాభిరామిరెడ్డి, రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్త్రీశక్తి పథకం మహిళలకు వరం: కురుగొండ్ల



మహిళా ప్రయాణికులు జీరో ఫేర్ టికెట్ ఇస్తున్న ఎమ్మెల్యే కురుగొండ్ల

వెంకటగిరి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): స్త్రీశక్తి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు వరం లాంటిదని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అన్నారు. శుక్రవారం వెంకటగిరి బస్టాండులో స్త్రీ శక్తి పథకాన్ని ఆయన ఆయన ప్రారంభించారు. మహిళలకు జీరో టికెట్ అందజేసి బస్సులోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి ప్రసాదరావు, ఆర్టీసీ డీఎం రామకృష్ణ, మజ్దూర్ యూనియన్ అధ్యక్షుడు రత్నం, నెల్లూరు డీసీఎంఎస్ చైర్మన్ గంగోటి నాగేశ్వరరావు, నియోజకవర్గ టీడీపీ పరిశీలకుడు జన్ని రమణయ్య, ఎస్ఎస్ఆర్ నాయుడు, గంగాధరం, పులికల్లు రాజేశ్వరరావు, పప్పు చంద్రమౌళిరెడ్డి, పోలేరమ్మ దేవస్థానం మాజీ చైర్మన్ గొల్లగుంట మురళీకృష్ణ, అవ్వారు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మాట నిలబెట్టుకున్నాం: విజయశ్రీ



ఫ్రీ బస్సును జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

సూళ్లూరుపేట, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల సందర్భంగా మహిళ లకు ఇచ్చిన మాటను సీఎం చంద్రబాబు నాయుడు నిలబెట్టుకున్నారని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ అన్నారు. సూళ్లూరుపేట ఆర్టీసీ బస్టాండు వద్ద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని జెండా ఊపి ప్రారంభించారు. జీరో ఫేర్ టికెట్‌తో ఎమ్మెల్యే కొంత దూరం బస్సులో ప్రయా ణించారు. కార్యక్రమంలో ఆర్డీవో కిరణ్మయి, తహసీల్దార్ గోపినాథ్ రెడ్డి, డిపో మేనేజర్ మల్లికార్జున, టీడీపీ నాయకులు తిరుమూరు సుధాకర్‌రెడ్డి, ఆకుతోట రమేష్, ఏజీ కిషోర్, మాధవనాయుడు, శ్రీనివాసులు, పళణి తదితరులు పాల్గొన్నారు.

సింగిల్ విండో చైర్మన్ బాధ్యతల స్వీకరణ

చిల్లకూరు, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): చిల్లకూరు సింగిల్ విండో చైర్మన్‌గా కొండా రామచంద్రారెడ్డి, సభ్యులుగా ఇరగ వీరరాఘ వయ్య, దర్శి రమణయ్య శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.

నేడు కృష్ణాష్టమి వేడుకలు

వెంకటగిరిటౌన్, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పద్మశాలి కల్యాణ మండపంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు శనివారం నిర్వహించనున్నట్లు అలి మిలి మల్లిఖార్జున్ తెలిపారు.



నగదు అందుకున్న విద్యార్థులతో విశ్రాంత ఉద్యోగుల సంఘ నాయకులు

విద్యార్థులకు ఆర్థిక సాయం

నాయుడుపేట టౌన్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో చదివి పదో తరగతి పరీక్షల్లో కనబర చిన విద్యార్థులు ఏ.ప్రవళిక, కె.మనోజ్ఞ, ఎస్‌కే.చమేలి, వాసులకు రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు ఉదయశంకర్, జిల్లా కార్యదర్శి పేర్నాటి వెంకటేశ్వర్లు ప్రోత్సా హక నగదు అందజేశారు. కార్యక్ర మంలో బట్టా సుబ్రహ్మణ్యం, ప్రమీ లమ్మ పాల్గొన్నారు.

స్త్రీ శక్తి పథకం చరిత్రాత్మకం: ఎమ్మెల్యే సుధీర్



బస్సును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, ఆర్డీవో

శ్రీకాళహస్తి ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): ఏపీలో మహిళలకు నిజమైన స్వాతంత్ర్యం కల్పించిన నేత ముఖ్యమంత్రి చంద్రబాబు అని ఎమ్మెల్యే సుధీర్ అన్నారు. పట్టణంలోని ఆర్టీసీ డిపో ప్రాంగణంలో శుక్రవారం స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే సుధీర్ మాట్లాడుతూ టీడీపీ ఆవిర్భావంతోనే మహిళ అభ్యున్నతికి అడుగులుపడ్డాయన్నారు. సీఎం దీర్ఘ దూరదృష్టితో చదువుకునే బాలికలకు ఉచిత బస్సు పాసులు తీసుకువచ్చారన్నారు. మహిళలకు మరింత స్వేచ్ఛ కల్పించాలన్న ఆశయంతో ఎన్నికలకు ముందు ఉచిత బస్సు పథకానికి హామీ ఇచ్చారని చెప్పారు. సూపర్‌సిక్స్ హామీల్లో ఉచిత బస్సు పథకం ద్వారా ప్రభుత్వం సిక్సర్ కొట్టిందన్నారు. అనంతరం తొలి బస్సును శ్రీకాళహస్తి నుంచి తొండమనాడులోని ప్రసన్న వేంకటేశ్వరాలయం వరకు జెండా ఊపి



బస్సులో మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్

ప్రారంభించారు. ఆ తరువాత తొలి టిక్కెట్‌ను ఆయన మాతృమూర్తి బొజ్జల బృందమ్మకు అందజేశారు. ఆ తరువాత బృందమ్మ కండక్టర్‌గా ఎమ్మెల్యే సుధీర్ బస్సుకు రథసారధిగా వ్యవహరించి మహిళల ఆనందోత్సవాల కేరింతలతో బస్సు ముందుకు సాగింది. ఆర్డీవో భానుప్రకాష్‌రెడ్డి, డిపో మేనేజరు మునిచంద్రయ్య, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా స్త్రీశక్తి ప్రారంభం

సత్యవేడు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): సత్యవేడులో స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ఎమ్మెల్యే ఆదిమూలం ప్రారంభించారు. శుక్రవారం సాయంత్రం సత్యవేడు ఆర్టీసీ బస్టాండు ఆవరణలో ఆర్టీసీ బస్సుకు పూజలు నిర్వహించి, జెండా ఊపి ప్రారంభించారు. డిపో డీఎం వెంకటరమణతో కలిసి ప్రయాణికురాలు యామినికి జీరో టిక్కెట్‌ను అందించారు. అంతకుముందు బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆదిమూలం మాట్లాడుతూ.. ఎన్నికల సందర్భంగా సీఎం చంద్రబాబు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో స్త్రీశక్తి ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం



జెండా ఊపి బస్సును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆదిమూలం

ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. తహసీల్దార్ రాజశేఖర్, ఎంపీడీవో త్రివిక్రమరావు, ఎస్‌ఐ రామస్వామి, మాజీ ఎంపీపీలు మురళి, గోవిందస్వామి, మాజీ వైస్ ఎంపీపీ అన్బు, వెంకటరమణ, రాజా పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు అవార్డుల ప్రదానం

ఏర్పేడు, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): ఉత్తమ సేవలు అందించిన పలువురు అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రశంసించి అవార్డును ప్రదానం చేసింది. ఏర్పేడు తహసీల్దారు భార్గవి తిరుపతిలో జరిగిన స్వాతంత్ర దినోత్సవాల్లో రాష్ట్ర దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చేతులమీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు. అదే విధంగా మంగళం డిపోలో పనిచేస్తున్న పాపానాయుడు పేటకు చెందిన అంబేడ్కర్ స్టార్ కృష్ణ ఉత్తమ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌గా అవార్డు అందుకున్నారు. ఏర్పేడు పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న మునీంద్రబాబు ఉత్తమ సేవా ప్రశంసా పత్రాన్ని ఎస్పీ హర్షవర్ధన్‌రాజుద చేతుల మీదుగా అందుకున్నారు. వీరిని పలువురు అభినందించారు.



అవార్డు అందుకుంటున్న తహసీల్దార్ భార్గవి

సత్యవేడు (ఆంధ్రజ్యోతి): విధి నిర్వహణలో ఉత్తమ పనితీరు కనబర్చిన సత్యవేడు సీఐ మురళి ఉత్తమ ప్రశంశా పత్రాన్ని అందుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తిరుపతి తారకరామ స్టేడియంలో నిర్వహించిన వేడుకలలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు. అదే విధంగా సత్యవేడు పంచాయతీ ఈవో మునిరవికుమార్, ఎంపీడీవో కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ హేమభూషణం, అగ్రికల్చర్ ఏడీఏ సుబ్రమణ్యం, సీడీపీవో దేవకుమారి తదితరులు ప్రశంశా పత్రాలను అందుకున్నారు.



ప్రశంశా పత్రం అందుకుంటున్న సీఐ మురళి

సిమెంట్ రోడ్ల తనిఖీ

బుచ్చినాయుడుకండ్రిగ, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): మండలంలో 2017-18 సంవత్సరంలో వేసిన సిమెంట్ రోడ్లను క్వాలిటీ కంట్రోల్ డీఈఈ శంకరయ్య, సిబ్బంది శుక్రవారం పరిశీలించారు. మండలంలో 25 సిమెంట్ రోడ్ల పనులకు సంబంధించి రూ.2కోట్లు ఖర్చు చేశారని తెలిపారు. ఈ పనులకు సంబంధించిన బిల్లులు పెండింగ్‌లో ఉండటంతో జిల్లా అధికారులు సిమెంట్ రోడ్ల నాణ్యతతోపాటు కొలతలు వేసి నివేదిక ఇవ్వాలన్నారు. దీంతో సిమెంట్ రోడ్ల నాణ్యతను పరిశీలించినట్టు తెలిపారు.



కృష్ణుడి చిత్రపటం ఊరేగింపు

బుచ్చినాయుడుకండ్రిగ, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో యోగా గురువు సురేష్‌నాయుడు ఆధ్వర్యంలో కృష్ణుడి చిత్రపటాన్ని ఊరేగించారు. ఈనెల 16న జన్మాష్టమిని పురస్కరించుకుని శ్రీకృష్ణావతరాన్ని సురేష్‌నాయుడు గ్రామస్తులకు వివరించారు. మహా విష్ణువు ఎనిమిదో అవతారం శ్రీకృష్ణుడని, కురుక్షేత్ర యుద్ధంలో అర్జునుడికి మార్గదర్శకత్వం చేసిన తీరు, భగవద్గీత ఉపదేశాలు గొప్పవని తెలిపారు.



వేడుకగా పద్మావతమ్మ ఊంజలసేవ

నారాయణవనం, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): నారాయణవనంలో కొలువై ఉన్న కల్యాణ వెంకన్న ఆలయంలో పద్మావతి అమ్మవారి ఊంజల సేవను శుక్రవారం వేడుకగా నిర్వహించారు. ఉదయం స్వామిఅమ్మవార్లకు శుక్రవారం సందర్భంగా నిత్య కైంకర్యాలు, ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారిని నూతన పట్టువస్త్రాలు, ప్రత్యేక పుష్పాలతో అలంకరించి, వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ ఊంజల సేవను నిర్వహించారు.



ఉప్పొంగిన దేశభక్తి

వేడుకగా స్వాతంత్ర్య దినోత్సవం ● వాడవాడలా జాతీయ జెండా రెపరెపలు



ఆర్డీవో కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే సుధీర్ - శ్రీకాళహస్తి న్యాయస్థాన ఆవరణలో జెండా వందనంలో న్యాయమూర్తి శ్రీనివాస్‌నాయక్ - శ్రీకాళహస్తీశ్వరాలయ పరిపాలన భవనంలో జరిగిన వేడుకల్లో ఈవో బాపిరెడ్డి తదితరులు - జెండాకు వందన సమర్పణ చేస్తున్న తిరుపతి విమానాశ్రయ డైరెక్టర్ - బీఎన్‌కండ్రిగలో తహసీల్దార్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ - సిద్ధార్థా ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ జెండాను అవిష్కరిస్తున్న కళాశాల పిన్సిపాల్

శ్రీకాళహస్తి, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య దినోత్సవ వేళ ప్రజలందరిలో దేశభక్తి తరంగంలా ఉప్పొంగింది. గడప గడపలో సందడి ప్రస్ఫుటమైంది. శ్రీకాళహస్తి ఆర్డీవో కార్యాలయం వద్ద ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి జెండా ఆవిష్కరించారు. పేదల అభ్యున్నతితోనే దేశాభివృద్ధి సాధ్యమని, ప్రపంచంలో భారత్ అగ్రగామిగా నిలిచే రోజులు త్వరలోనే వస్తాయని ఎమ్మెల్యే అన్నారు. ఆర్డీవో భానుప్రకాష్‌రెడ్డి, టీడీపీ నాయకులు చెంచయ్యనాయుడు, మునిరాజానాయుడు తదితరులు పాల్గొన్నారు. శ్రీకాళహస్తి న్యాయస్థాన భవనంలో 12వ అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీనివాసనాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పారా లీగల్ వలంటీర్లు పాల్గొన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయ పరిపాలన భవనంపై భరతమాతకు పూజలుచేశారు. అనంతరం జాతీయ జెండాను ఈవో బాపిరెడ్డి ఆవిష్కరించారు. టీడీపీ కార్యాలయంలో పట్టణాధ్యక్షుడు విజయకుమార్ జాతీయ జెండాను ఎగురవేసి వందన సమర్పణ చేశారు. అలాగే పలు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు, విద్యా సంస్థల్లో స్వాతంత్ర్య దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

సత్యవేడు (ఆంధ్రజ్యోతి): మండలంలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవాలను ఘనంగా నిర్వహించుకున్నారు. పట్టణంలోని ఎంజేపీబీ బాలుర గురుకుల పాఠశాలలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే ఆదిమూలం పాల్గొని జెండా ఆవిష్కరించారు. ప్రిన్సిపాల్ సత్యనారాయణ, తహసీల్దార్ రాజశేఖర్, ఎంపీడీవో త్రివిక్రమరావు, ఎస్‌ఐ రామస్వామి తదితరులు పాల్గొన్నారు.ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ ప్రతిమ, జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో న్యాయమూర్తి వెంకటనాగరాజు జెండా ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాజశేఖర్, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ రామస్వామి, సబ్‌జైల్‌లో సూపరింటెండెంట్ కరీముల్లా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

● శ్రీసిటీలో బిజినెస్ సెంటర్ ప్రాంగణం వద్ద జరిగిన కార్యక్రమంలో శ్రీసిటీ ఇన్‌చార్జి డీఎస్పీ జీ.చెంచుబాబు జాతీయ పతాకం ఆవిష్కరించి, జెండా వందనం చేశారు. శ్రీసిటీ సెక్యూరిటీ సిబ్బంది కవాతు నిర్వహించారు. శ్రీసిటీ సెక్యూరిటీ అండ్ విజిలెన్స్ హెడ్ రమేష్ సాదరస్వాగతం పలికారు. శ్రీసిటీ ఎండీ రవిసన్నారెడ్డి తన సందేశంలో శ్రీసిటీ పారిశ్రామిక ఉద్యోగులకు, పరిసర గ్రామాల ప్రజలకు స్వాతంత్ర్య శుభాకాంక్షలు తెలిపారు.

● శ్రీసిటీ పరిసరాల్లోని సెజ్ డెవలప్‌మెంట్ కమిషనర్ కార్యాలయం, హెచ్‌ఆర్‌డీ అకాడమీ, క్రియా యూనివర్శిటీ, ట్రిపుల్ ఐటీ, చిన్మయ విద్యాలయ, ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

కేవీబీపురం (ఆంధ్రజ్యోతి): మండలంలో స్వాతంత్ర్య దినోత్సవాలను ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేసి వందన సమర్పణ చేశారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మునిలక్ష్మి, ఎంపీడీవో మాలతి జెండా ఎగురవేశారు. తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు రోశయ్య, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ నరేష్, ఆరోగ్యకేంద్రంలో వైద్యాధికారి రామనాయక్, జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎంఈవో లక్ష్మీపతి జెండా ఆవిష్కరించారు.

రేణిగుంట (ఆంధ్రజ్యోతి): రైల్వేస్టేషన్, సీఆర్‌ఎస్, తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయంలో స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విమానాశ్రయ డైరెక్టర్ భూమినాథన్ జెండా ఆవిష్కరించారు. సీఐఎస్‌ఎఫ్ భద్రత దళం కమాండెంట్ అనురాగ్ యాదవ్ నేతృత్వంలో బలగాలు చేసిన విన్యాసాలు ఆద్యంతం ఆకట్టుకున్నాయి.

● కరకంబాడిలోని అమర రాజా విద్యాలయంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవాలకు ముఖ్య అతిథిగా అమర్‌రాజా హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గౌరినేని రమాదేవి ముఖ్యఅతిథిగా హాజరై త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం టెన్త్ టాపర్లకు నగదు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నళినీ కుమార్, హెచ్ఎం దేవీప్రియ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బుచ్చినాయుడుకండ్రిగ (ఆంధ్రజ్యోతి): నాడు వీరుల త్యాగ ఫలితమే నేడు స్వతంత్ర్య ఫలాలను అనుభవిస్తున్నామని తహసీల్దార్ శ్రీదేవి తెలిపారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీదేవి, మండల పరిషత్ కార్యాలయంలో వైస్ ఎంపీపీ మునెమ్మ, ఎంపీడీవో వెంకటరత్నమ్మ, పోలీసుస్టేషన్‌లో ఎస్‌ఐ విశ్వనాథనాయుడు జెండాలను ఆవిష్కరించారు. ఇక కల్లివెట్టు ఉన్నత పాఠశాలలో విద్యార్థుల వేషధారణలు, విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఇక మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించకపోవడం గమనార్హం.

పిచ్చాటూరు (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు కుబేంద్రన్ ఆధ్వర్యంలో 50 అడుగుల త్రివర్ణ పతాకంతో ర్యాలీ నిర్వహించారు. జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు, పిచ్చాటూరు ఎస్‌ఐ వెంకటేశ్వరులు, టీడీపీ మండల అధ్యక్షుడు తిరుమలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాగలాపురం (ఆంధ్రజ్యోతి): మండలంలో స్వాతంత్ర్య దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సుధ, ఎంపీడీవో కార్యాలయంలో, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ సునీల్ ఆధ్వర్యంలో, పీహెచ్‌సీలో వైద్యాధికారి ఆధ్వర్యంలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు.

నారాయణవనం (ఆంధ్రజ్యోతి): మండలంలో స్వాతంత్ర్య దినోత్సవాలను ఘనంగ నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో అరుణ, జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యుడు సుమన్ కుమార్, ఎంపీపీ దివాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ శివశంకర్ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. మండలంలోని సిద్ధార్థా ఇంజనీరింగ్ కళాశాలలో స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఏర్పేడు (ఆంధ్రజ్యోతి): ఏర్పేడు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సౌభాగ్యం, వైస్ ఎంపీపీలు శ్రీనివాసులుయాదవ్, జనార్దనరెడ్డి, టీడీపీ నాయకులు గురవారెడ్డి, పొన్నారావు, నాగరాజునాయుడు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ జరిగింది. తహసీల్దారు కార్యాలయం వద్ద తహసీల్దారు భార్గవి, ఏర్పేడు పోలీస్‌స్టేషన్ ముందు సీఐ శ్రీకాంత్‌రెడ్డి సిబ్బందితో జెండా ఆవిష్కరించారు. పల్లం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు 1,200 అడుగుల జాతీయ పతాకంతో ర్యాలీ నిర్వహించారు.



సత్యవేడు ఎంజేపీబీలో జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే ఆదిమూలం - అమరరాజా విద్యాలయ విద్యార్థికి నగదు బహుమతి అందిస్తున్న రమాదేవి



1,200 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ చేస్తున్న పల్లం ఉన్నత పాఠశాల విద్యార్థులు - పిచ్చాటూరులో తిరంగా ర్యాలీ - కేవీబీపురం తహసీల్దారు కార్యాలయంలో జెండా ఆవిష్కరణ - శ్రీసిటీలో కవాతు

వికసిత్ భారత్‌కు కృషి చేద్దాం

ఐఐటీ, ఐసర్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం



ఐసర్‌లో జెండాను ఆవిష్కరిస్తున్న డైరెక్టర్ శాంతను భట్టాచార్య, అధ్యాపకులు తదితరులు - జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఐఐటీ డైరెక్టర్ కేఎన్ సత్యనారాయణ

ఏర్పేడు, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): ఏర్పేడులోని కేంద్రీయ విద్యాసంస్థలు ఐఐటీ, ఐసర్‌లో 79వ స్వాతంత్ర్య దినోత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఐఐటీలో విద్యార్థులు, అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొని దేశభక్తిని చాటుకున్నారు. ఐఐటీ డైరెక్టర్ కేఎన్‌సత్యనారాయణ... స్వేచ్ఛ ప్రాముఖ్యాన్ని వివరించారు. ఐఐటీలో విద్యార్థుల ఆధ్వర్యంలో సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. దేశ సాంస్కృతిక వారసత్వాన్ని హైలెట్ చేస్తూ కల్చరల్ క్లబ్ దేశ భక్తి గీతాలు, నృత్యాల వంటి ప్రదర్శనలు నిర్వహించారు. ఐసర్‌లో జరిగిన కార్యక్రమంలో డైరెక్టర్ శాంతను భట్టాచార్య మాట్లాడుతూ... వికసిత్‌భారత్ 2047 సాధనలో భాగస్వాములవుదామని కోరారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ కోహ్లీ, జాయింట్ రిజిస్ట్రార్ రమేష్, లెఫ్టినెంట్ కమాండర్ కుమార్ హిమాన్షు, శేఖర్ పాల్గొన్నారు. వారం రోజులుగా ఐఐటీ, ఐసర్‌లో స్వాతంత్ర్య దినోత్సవాలను పురస్కరించుకుని నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు డైరెక్టర్లు బహుమతులు ప్రదానం చేశారు. వ్యాసరచన, చిత్రలేఖనం వంటి పోటీలు నిర్వహించారు.

ముత్యాలమ్మకు ప్రత్యేక పూజలు

శ్రీకాళహస్తి, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న ముత్యాలమ్మ ఆలయంలో అమ్మవారికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాల్గో శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని అమ్మవారికి పలు రకాల అభిషేకాలు నిర్వహించారు. అనంతరం పూలతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.

కేజీబీవీ విద్యార్థుల ప్రతిభకు గుర్తింపు

కేవీబీపురం, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): మండలంలోని కేజీబీవీ స్కౌట్స్ అండ్ గైడ్స్ తిరుపతిలో జరిగిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ పరేడ్ పాల్గొన్నారు. వారికి దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి జ్ఞాపికను బహూకరించారు. గైడ్స్ కెప్టెన్ సతీసావిత్రి, ఇన్‌ఛార్జి కార్యదర్శి విజయకుమార్, జాయింట్ సెక్రటరీ పుష్ప, ట్రైనింగ్ కమిషన్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



మేకలపై దూసుకెళ్లిన కంటైనర్

వరదయ్యపాళెం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వీకేఆర్‌వై కాలనీలో ఓ కంటైనర్ అతి వేగంగా వెళుతూ మేకలపై దూసుకెళ్ళింది. గ్రామానికి చెందిన పాడి రైతు నడిపయ్య బుధవారం రాత్రి తన మేకలను తోలుకుంటూ ఇంటికి వెళుతుండగా హీరో కంపెనీ వైపునకు వస్తున్న కంటైనర్ వేగంగా మేకలపైకి దూసుకొచ్చింది. ఈ ఘటనలో నడిపయ్యకు చెందిన ఏడు మేకలు అక్కడికక్కడే మృతి చెందాయి.